# నవతెలంగాణ

## నల్లగొండ

1

సోమవారం | ఆగస్టు 26. 2024 | www.navatelangana.com


## పండుగలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నవతెలంగాణ-నార్కట్ పల్లి**

పండుగలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి అని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలో యాదవ్ సంఘం కులస్థులు ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, మట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు భరత్ నడింపల్లి నాగరాజు, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఇకనుంచి ముత్యాలమ్మకు వారంలో రెండ్రోజులు పూజలు

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ పట్టణంలోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రతి ఆదివారం, గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ గంగాధర యోగానందం తెలిపారు. ఆదివారం నెలవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ ప్రత్యేక పూజలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మురారి శెట్టి కృష్ణమూర్తి, చెవుగొని శ్రీను, కౌన్సిలర్లు, కాళికామాత దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర రవిశంకర్, శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు చెవుగోని సైదులు, కార్యదర్శి యాసరపు వెంకన్న, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్

**నవతెలంగాణ-డిండి**



ప్రభుత్వం రైతు రుణమాఫీని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా, భార్య భర్తలున్న రైతులకు 2 లక్షలకు పైబడిన రుణాలను మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. భర్తలు రైతులుగా ఉండి భార్యకి రూ.లక్షకు పైగా రుణం, భర్తకు రూ.2లక్షలకు పైన ఉన్న రుణాలను మాఫీ చేయలేదని పేర్కొన్నారు.ఇద్దరిలో ఏ ఒక్కరికి రుణమాఫీ చేయకపోవడంతో భార్య భర్తలున్న రైతులకు తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. ప్రభుత్వం ఆలోచించి భార్య భర్తలున్న రైతులకు షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు.ప్రతి రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలన్నారు.డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం ఇప్పటికే వరి నాట్లు వేసుకున్నారని, ప్రాజెక్టులో నీరు మరో వారం రోజులకు మాత్రమే సరిపడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు రైతుల పంటలను కాపాడేందుకు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా డిండి ప్రాజెక్టు ను నింపి రైతుల పంటలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వినతి

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండలం కుంకుండుచెట్టు తండాలో వున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదివారం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చలకుర్తి నుండి కుంకుడుచెట్టు తండా,మినీ రైస్‌మిల్లుకు పోయే ఎల్టీలైన్ గ్రామంలో ఇండ్లపైనుంచి గతంలో తీశారు.తద్వారా గ్రామస్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు బయాందోళన చెడుతున్నారని కనుక ఈ లైన్‌తండా ఊరి వెనుకనుంచి మార్చాలని కోరారు.తండా నుంచి చలకుర్తి వెళ్లే దారిలో సెంటర్ పాయింట్ వద్ద 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరొకచోటుకు మార్చాలన్నారు.గ్రామంలో ఇండ్ల పైనుంచి కిందికి వంగిన విద్యుత్ లైన్లు ప్రమాదంకరంగా మారాయని వాటిని సరిచేయించాలని తెలిపారు. గ్రామంలో మంచర్లకాలనీ, ఆంజనేయస్వామి కాలనీ గతంలో విద్యుత్ కొరకు బంజర్ కేబుల్ తీశారని, ఇప్పుడు ఆవైరు పనిచేయక కరెంటు సరఫరా కాక అంధకారంలో మగ్గుతున్నామని తెలిపారు.ఇంకా కొన్ని వీధుల్లో 15 కరెంటు స్తంభాల అవసరం ఉందని, వాటిని మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.స్పందించిన జయవీర్‌రెడ్డి త్వరలో ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి గ్రామంలో కరెంట్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రమావత్ చందు, మంచర్ల శ్రీను, మోత్య, హతీరాం, లచ్చీరాం, భాష్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ

**నవతెలంగాణ-మర్రిగూడ**

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మర్రిగూడ మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కుదాబాక్షపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాలకార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముత్యాలమ్మ వారికి ప్రత్యేక బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్,పందుల పాండుగౌడ్, యాదమ్మ, జావీద్,నాగరాజు,కారింగు నర్సింహా,శేఖర్,జంగయ్య, బొడ్డుపల్లి సైదులు, పాండు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ మట్టిపెల్లి రామచంద్రుకు డాక్టరేట్

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



అర్వపల్లి మండలం, వర్ధమానుకోట గ్రామానికి చెందిన మట్టిపెల్లి చక్రయ్య కొమురమ్మ దంపతుల కుమారుడైన మట్టిపెల్లి రామచంద్రుకి ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ అనాలసిస్ ఆఫ్ ఎంహెచ్డి నాన్-న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్ ఫ్లో విత్ గైరోటాక్టిక్ మైక్రో ఆర్గానిసమ్స్ ఇన్ ఎ పోరస్ మీడియం ఓవర్ డిఫరెంట్ జామెట్రీస్' అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. మహాత్మ గాంధీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, గణిత శాస్త్రం మీద ఉన్న ఆసక్తి, కొత్త ఆవిష్కరణలు చేయాలన్న తపనతో పీహెచ్డీ లో జాయిన్ అయ్యి ఉత్తమ జర్నల్స్ లలో పరిశోధన పత్రాలు ప్రచురితం చేసి ఉస్మానియా యూనివర్సిటీ కి థీసిస్ సమర్పించినందుకు గాను ఓయూ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది.100 యేండ్ల చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా అందుకోవడం పట్ల ప్రొఫెసర్లు ,మిత్రులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు రామచంద్రు ను అభినందించారు.

## గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, కృష్ణుడు ,గోపికలు, యశోద, రాధా బట్టి వివిధ యేషాధారణలో అలరించారు. అనంతరం బాలబాలికలు శ్రీకృష్ణ జన్మ వృత్తాంతాన్ని మరియు శ్రీకృష్ణ భగవద్గీతలో చెప్పిన సత్యాలను కళ్ళకు కట్టేలా ప్రదర్శించారు. అనంతరం భవద్గీత సారాంశాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నవతెలంగాణ-కేతేపల్లి**

కేతేపల్లి మండలంలోని బండ పలెం గ్రామానికి చెందిన బుచ్చాల ఎల్లమ్మ 65 అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు . ఆమె మృతదేహం పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కు అందజేత

**నవతెలంగాణ-చండూరు**

మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం తో చండూరు మండలము లో ని పలు గ్రామ పంచాయితీలలోని 23 కుటుంబాలకు రూ.693500/- సీఎం సహాయనిది చెక్ లను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదప్రజల పాలిటి వరం అని అన్నారు. లబ్ధిదారుల తరుపున ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూత రాజు ఆంజనేయులు, పుల్లెంలో కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు, వడ్డేగోని చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ సిఫార్సులను అమలు చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

బీపీ మండల్ సిఫారసులను అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక యాదవసంఘం భవనంలో బిందేశ్వర్‌ప్రసాద్ మండల్ 16వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యాదవఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య ఉద్యోగులసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అశోక్, పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్,కార్యదర్శి పిన్నిబోయిన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కాశీయాదవ్ నాగరాజు, సురేష్, కోటయ్య, నడ్డి శివకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్**

పట్టణంలోని తాళ్లగడ్డ పందిర్లపల్లి చెరువుకట్ట ముత్యాలమ్మ తల్లి బోనాలమహోత్సవాన్ని 2వ వార్డు కౌన్సిలర్ బాసాని అలివేలుగిరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో గాయం ఉపేందర్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, చిలుకూరిబాలకృష్ణ, జలందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించామని ఆ పాఠశాల కరస్పాండెంట్ జ్యాన్సెస్,డైరెక్టర్ హృదయరాజు తెలిపారు.చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలో పలువుర్ని అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేంద్ర, వరలక్ష్మి,సుజాత, రాధ,అరుణ, ఝాన్సీ,ఇందిర, అనసూయ,ఉష,రుతూ,హసీనా,రోజారాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో.. విద్యాశాఖ..

అజ్ఞానాన్ని తొలగించేది అక్షరం. విజ్ఞానాన్ని పంచేది విద్యాలయాలు. సమాజ మార్పు కోసం పనిచేయాల్సిన జిల్లావిద్యాశాఖ. నిద్రమత్తులో కొనసాగుతుందని చెప్పడానికి నిదర్శనంగా తాజాగా జిల్లా విద్యాధికారి జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాలో చర్చనీయగా మారాయి.. తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం కేటాయించని మండలాన్ని లేనిది ఉన్నట్టుగా ఉత్తర్వులు జారీ చేసి విద్యాశాఖ నిద్రమత్తులో ఉన్నట్లు స్పష్టం చేసింది.

## లేనిది ఉన్నట్టు ఉత్తర్వులు జారీ

- డీఈవో ఉత్తర్వులతో అయోమయం
- ప్రొసీడింగ్స్ కొత్తగా ఏర్పాటైన మండలంగా అమ్మనబోలు
- మండలంగా ఏర్పాటు కానప్పుడు ఎలా పేర్కొంటారని చర్చ


**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

**పోరాటం చేస్తే అమ్మనబోలు మండలం కాలే.....**

.నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామస్తులు . గత బీఆర్ఎస్ హయాంలో తమ గ్రామాన్ని చుట్టుపక్కల గ్రామాలతో కలిపి మండల కేంద్రంగా ప్రకటించాలని ఏడాదిపాటు గ్రామస్తులు రిలే దీక్షలు చేశారు. పార్టీలకతీతంగా ఈ దీక్షల్లో పాల్గొన్నారు. హడావిడిగా ఐదు గ్రామాలతో కూడిన అమ్మనబోలును మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తాత్కాలికంగా ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు.. అంతరం ఎన్నికలు రావడంతో అమ్మనబోలు మండల ఏర్పాటుకు బ్రేక్ పడింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ హయాంలో నేటికీ మండల ఏర్పాటుపై అధికారిక ప్రకటన రాలేదు.

**లేనిది ఉన్నట్టు ఉత్తర్వులు జారీ**

ప్రభుత్వ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆయా పాఠశాలల్లో తొలిమెట్టు పర్యవేక్షణ బాధ్యతను ఆయా మండలాల విద్యాధికారులపై అప్పగించింది. అయితే ఎంఈవోలు లేని మండలాల్లో జీహెచ్ఎంలకు అప్పగిస్తున్నారు.ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖాధికారి పేరిట తాజాగా జారీ అయిన ఓ ఉత్తర్వుల్లో అమ్మనబోలును కొత్తగా ఏర్పడిన మండలంగా పేర్కొనడం ఆశ్చర్యానికి,అయోమయానికి గురిచేస్తోంది.తొలిమెట్టుకు ఎంఎన్వోగా.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి కి అప్పజెప్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గుడిపల్లి, గట్టుపల్ నూతన మండలాలతో పాటు లేని అమ్మనబోలు గ్రామాన్ని మండలం గా కోరుకుంటూ ఉత్తర్వులు జారీ చేయడం ఆబాసు పాలుకు గురిచేసింది.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER NALGONDA DISTRICT

Present: Sri B.Bikshapathi, M.A., B.Ed.,

Proc.RC.No.201/C7/SS/NLG/2024 Dated: 22.08.2024

Sub:- SS-Nalgonda – Implementation of FLN, LIP etc. in all Government & Local body Schools, KGBVs,URS,TG Model Schools & TREIS in the district under the control of School Education Department for quality improvement – Nomination of Mandal Nodal Officers to Newly formed Mandals in the district for the AY 2024-25 Orders - Issued-Reg

Ref:- Minuets of the Zoom meeting, conducted by the Director SCERT, Telangana, Dt: 20-08-2024.

...

The Commissioner, School Education, Telangana, Hyderabad has issued orders to Nominate Senior Gazetted Headmasters as Mandal Nodal Officers to visit the schools, 2 days in a week in the mandal as a part of Academic Monitoring for Quality Improvement in all the Government and Local Body Schools, KGBV, URS TGMS and TREIS in the district under the control of District Educational Officer, Nalgonda as per prescribed guidelines.

In view of the above, the following senior Gazetted Headmasters are hereby nominated as Mandal Nodal Officers for the AY 2024-25.

| Sl No | Name of the Mandal | Name of the MNO | Desg | Place of working | Contact No | Remarks |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | Ghattuppal | J. Amrutha Devi | GHM | ZPHS Ghatuppal | [illegible] | Newly formed Mandal |
| 2 | Gudipally | S.Sreenaiah | GHM | ZPHS Gudipally | [illegible] | Newly formed Mandal |
| 3 | Ammanabole | J.Sekher Reddy | GHM | ZPHS Ammanabole | [illegible] | Newly formed Mandal |

Therefore, the above Nominated Gazetted Headmasters are instructed to visit schools, 2 days in a week in a month as a part of Academic Monitoring for Quality improvement in all the Government and Local Body Schools, KGBVs, URS, TG Model Schools and TREIS and attain to any other work assigned by the District Educational Officer, Nalgonda.

Encl:- Job chart of Mandal Nodal Officers.

Dist. Educational Officer & EO, DPO, SS, Nalgonda

**ప్రొసిడింగ్స్ కొత్తగా ఏర్పాటైన మండలంగా అమ్మనబోలు..**

అమ్మనబోలు గ్రామ ప్రజల చిరకాల వాంఛ తీరకపోగా.. ప్రభుత్వ శాఖల్లో కీలక బాధ్యత వహించాల్సిన. విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉంటూ. లేని మండలాన్ని ఈనెల 20న జిల్లా విద్యాశాఖ అధికారిప్రొసిడింగ్‌తో అమ్మనబోలు గ్రామాన్ని మండలంగా రూపొందిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇదేంటి ప్రభుత్వం మండలం చేయలేదు కదా.. ఉత్తర్వులు ఇలా వచ్చాయి ఏంటి? అనే ప్రశ్నలు. ఉపాధ్యాయ వర్గంలో చర్చనీయాంశంగా మారింది. లేని మండలాన్ని నూతన మండలంగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేయడం విస్మయానికి గురిచేసింది.

**మండలంగా ఏర్పాటు కానప్పుడు ఎలా పేర్కొంటారని చర్చ**

సమాజంలో కీలక పాత్ర పోషించాల్సిన విద్యాశాఖ అధికారులే లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా. ఉత్తర్వులు జారీ చేయడం.. ప్రభుత్వ విద్య శాఖకు మచ్చ తెచ్చినట్టేనని మండలం గా అమ్మనబోలు కానప్పుడు. ప్రభుత్వ శాఖ ఉత్తర్వుల్లో ఎలా పేర్కొంటారని అమ్మన బోలు గ్రామంలో ప్రధాన చర్చాంశానియంగా మారింది. వాస్తవానికి మండలం గా ఏర్పడిందా?. కావాలని ప్రభుత్వం ప్రకటించకుండా దాచి పెట్టారా?. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో. అమ్మనబోలు గ్రామం మండలం గా ఉన్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయా? ప్రశ్నార్థకంగా మారింది.

# యానాల శాంతమ్మ మృతి పట్ల ప్రముఖుల సంతాపం

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రముఖ వైద్యుడు యానాల మోహన్ రెడ్డి సతీమణి యానాల శాంతమ్మ శనివారం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శనివారం రాత్రి ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ నుండి నకిరేకల్‌కు తీసుకొచ్చారు. పట్టణంలోని మమతా నర్సింగ్ హోమ్‌లో మృతదేహాన్ని జన సందర్శన కోసం ఉంచారు. ఆదివారం ఉదయం నుండే పట్టణ ప్రముఖులు, పరిసర గ్రామాల ప్రజలు వందలాది సంఖ్యలో హాస్పిటల్ కు తరలివచ్చారు. ఆమే మృత దేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్, వైద్యులు ఆర్. వీరబ్రహ్మం, కే. సత్యనారాయణ గౌడ్, ఏవీఎం విద్యాసంస్థల చైర్మన్ కందాల పాపిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్. రామ్మోహన్రావు, ఎల్లపురెడ్డి యాదగిరి రెడ్డి, ఎర్ర శంబులింగారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. శాంతమ్మ అంత్యక్రియలు పట్టణంలోని స్మశాన వాటికలో నిర్వహించారు.



**సీపీఐ(ఎం) నాయకుల సంతాపం..**

యానాల శాంతమ్మ మృతదేహాన్ని స్థానిక సీపీఐ(ఎం) నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సీనియర్ నాయకులు యాట నరసింహారెడ్డి, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఒంటెపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, గుడుగుంట్ల బుచ్చి రాములు, ఏర్పుల తాజేశ్వర్, యానాల కృష్ణారెడ్డి తదితరులున్నారు.



# రెండు వేర్వేరు బస్సు ప్రమాదాలు

- డీసీఎంను ఢీకొట్టిన మార్నింగ్ స్టార్ ప్రయివేట్ ట్రావెల్స్
- క్లీనర్ మృతి, ఐదుగురికి గాయాలు

**నవతెలంగాణ వేములపల్లి**



మండలపరిధిలోని అద్దంకి నార్కట్పల్లి రహదారిపై ఆదివారం తెల్లవారుజామున రెండు వేరు వేరు బస్సు ప్రమాదాలు జరిగాయి. మండలంలోని శెట్టిపాలెం సమీపంలో రైస్ మిల్లు సమీపంలో ఆగి ఉన్న డీసీఎం వ్యాను వెనకనుంచి ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో బస్సులోని క్లీనరు అక్కడికక్కడే మృతి చెందగా ఐదురికి స్వల్ప గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్నింగ్ స్టార్ ప్రవేట్ ట్రావెల్ బస్సు రాత్రి 8 గంటలకు ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల నుంచి 27 మంది ప్రయాణికులు డ్రైవర్ కేసాని మురళీకృష్ణ ,క్లీనర్ దావాలా దావీద్ (40) లతో బస్సు హైదరాబాద్ కు బయలుదేరింది. రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోని మహర్షి మిల్లు సమీపంలో రోడ్డు పక్కన నిలిచి ఉన్న డీసీఎం వ్యాన్ ను అతివేగంగా వచ్చి వెనుక వైపు నుంచి ఢీ కొట్టింది.ఈ సంఘటనలో డీసీఎం బస్సు మధ్యలో ఇరుక్కున్న బస్సు క్లీనర్ దావీదుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు.మృతి చెందిన దావీదు పల్నాడు జిల్లా చిలకలూరిపేట వైయస్సార్ కాలనీకి చెందిన వాడు. అతనికి భార్యముగ్గురు కూతుర్లు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్వల్పగాయాలైన వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ తరలించారు.బస్సులోని ప్రయాణికులను వేరొక బస్సులో తమ గమ్యస్థానాలకు పంపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. తెలిపారు.

**ప్రయివేట్ ట్రావెల్ బస్సు బోల్తా**

ప్రయివేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మండల కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎల్వీఆర్ ప్రయివేట్ ట్రావెల్ బస్సు శనివారం సాయంత్రం ఐదు గంటలకు జగిత్యాల నుంచి 30 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఒక క్లీనర్ తో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పామూరుకు బయలుదేరింది.తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో మండలకేంద్రంలోని ఎస్‌సీ కాలనీ సమీపానికి రాగానే బస్సు ముందు ఎడమ టైరు పగిలిపోవడంతో బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డు అవతలకు వెళ్లి బోల్తా కొట్టింది.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని స్వల్పంగా గాయపడిన ప్రయాణికులను తక్షణమే వేరే బస్సులో వారి గమ్యస్థానాలకు తరలించారు. నష్టం జరగపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## నర్సింహాచార్యులకు అర్చక సామ్రాట్, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు



**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణా సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డు వారు తమిళనాడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాలలోవివిధ రంగంలో కళాకారులకు కవులకు రచయితలకు అర్చకులకు పురోహితులకు జ్యోతిష్య నిపుణులకు తెలుగు సంస్కృతి జాతీయ పురస్కారం హైద్రబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం జరిగిన ప్రదానోత్సవంలో మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో ని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీఉత్తరపల్లి నరసింహాచార్యులకి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్య నిర్వాహణఅధికారి అద్దంకి నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అర్చకత్వంలో ఆర్చక సమ్రాట్ బిరుదు, లైఫ్ టైమ్ అచీర్మెట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ,రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర టే లిఫోన్ శాఖ మంత్రి రవీందర్ రావు, రాష్ట్రదేవాదాయ ధర్మదాయశాఖ ప్రధాన కార్యనిర్వహిణఅధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ,ఆధ్యాత్మిక గురువు దైవాజ్ఞ శర్మ నవల రచయిత సూరేపల్లివిజయ మారేపల్లి నర్సింహాచార్యులు రాజోలి పురిందర్ జోగులాంబ దేవాలయం కార్యదర్శి వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరి శంకర్ దత్తాత్రేయ చారి కవులు రచయితలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్**



పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు అన్నారు. ఆదివారం శ్రావణమాసం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు, సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, కోల రామస్వామి, కొంక వెంకన్న, లింగంపల్లి శ్రీనివాసు, నక్క శేఖర్, కోల రాంబాబు, గుడిష దుర్గా ప్రసాదు, కోల రవి, కొంకా శ్రీనివాసు, నక్క బిక్షం, పర్సనబోయిన శ్రీనివాసు, కోలా శ్రీనివాసు, అవతారపు మురళి, కోల వెంకన్న, పఠాని సైదులు, దుండిగలా ప్రసాదు, దుండిగాల తిరుమల, అవధారపు ఈదయ, బంటు రమేష్, కొంక దుర్గయ్య, నక్క రాము, కోల శివ, నక్క సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధిదీపాలు

**నవతెలంగాణ-శాలిగౌరారం**

మండల పరిధిలోని గురజాల గ్రామంలో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు, దానితో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా గురుజాల గ్రామస్తుడైన ముత్యాల ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం వాన కాలం కావడం తో సాయంత్రం వేళన పాములు,తేళ్ల లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి , రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారని అన్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చెప్పినప్పటికీ పంచాయతీ లో నిధులు లేవని సాకు చెప్తున్నాడని వాపోయారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గురజాల గ్రామం లో వీధి లైట్లు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గుడి నిర్మాణానికి విరాళం

**నవతెలంగాణ-మర్రిగూడ**

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆదివారం రూ.10వేల విరాళాన్ని ముద్దం శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, పోలగుని రమేష్,సురేష్ పాల్గొన్నారు.

## షేక్ మౌలాలి, దేవ భిక్షం మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

- రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



షేక్ మౌలాలి, దేవ భిక్షం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని కిష్టాపురం, చింతిర్యాల గ్రామాలకి చెందిన షేక్ మౌలాలి, దేవ భిక్షం ఇటీవల మరణించారని, వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారు పార్టీకి ఎన్నో ఏళ్లుగా పార్టీకి కృషి చేస్తూ, సేవలు చేశారని, వారి సేవలు మరవలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రానికి చెందిన గుంజ ఎల్లయ్య(70) ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెం దారు.ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలి పిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన ఎల్లయ్య టివి ఎస్ పై గ్రామ శివారు లో గల పొం లం వద్దకు వెళ్ళాడు.పొలంలో యూరియా చల్లి ఇంటికి తిరిగి వ స్తుండ గా బారాత్ గూడెం సమీ పం లో 65జాతీయ రహదారిపై సూర్యాపేట వైపు వెళ్ళుతున్న డి సిఎం వెనుక నుంచి ఢీ కొట్టింది తీవ్ర గాయాలపాలైన ఆయన అ క్కడికక్కడే మృతి చెందారు.మృ మునికి భార్య ముగ్గురు కుమార్తె లు వున్నారు.శవ పరిక్షల కోసం మృత దేహన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.బందు వుల పిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ ఐ చెప్పారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడో మహాసభలు
- జిల్లా అధ్యక్షులుగా ఐతబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శిగా బుక్క రాంబాబు ఎన్నిక






నవతెలంగాణ-సూర్యాపేట

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ఘనంగా టిడబ్ల్యుజేఎఫ్ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన రాష్ట్రంలో జర్నలిస్టుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా జర్నలిస్టులపై దాడులు చేస్తూ వారిని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనిని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జర్నలిస్టులపై దాడులను నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక జీవో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లు ఈ ప్రభుత్వం చేస్తే తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ ఊరుకునేది లేదని అన్నారు. అలాగే జర్నలిస్టుల కుటుంబాల కోసం ఎడ్యుకేషన్ సిస్టం లో ప్రత్యేక జీవో తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మృత్యు వాత పడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదని, వెంటనే అమలు చేసి వారి కుటుంబానికి బాసటగా నిలవాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు కనీస వేతన సదుపాయం కల్పించి సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు కానీ అనారోగ్య సమస్యతో గానీ చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర నాయకులు పుప్పాల మట్టయ్య మాట్లాడుతూ జర్నలిజం అనేది నేడు మనలో మనకే పోటీ తత్వం పెరిగింది అన్నారు. వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పత్రికలను గ్రేడింగ్ చేయడం వలన చాలామంది జర్నలిస్టులు అక్రిడేషన్ రాకుండా నష్టపోయారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో గత ప్రభుత్వం కేసుల విషయం చెప్పి తప్పించుకుంటూ వచ్చిందని, సుప్రీంకోర్టులో ఉన్న కేసులు కొట్టివేయడం వల్ల ఇప్పుడు జిల్లాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన స్పందించే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.


సట్టు శ్రీనివాస్
నేషనల్ కౌన్సిల్ మెంబర్


పల్లె వెంకటరెడ్డి
రాష్ట్ర కౌన్సిల్ మెంబర్


బి.వెంకటేశం
రాష్ట్ర కౌన్సిల్ మెంబర్


చలిగంటి దామోదర్
జిల్లా ఉపాధ్యక్షులు


తొట్ల ఉపేందర్
సంయుక్త కార్యదర్శి


జి.లింగమూర్తి
కార్యవర్గ సభ్యులు


శ్యాంబాబు
కార్యవర్గ సభ్యులు


చల్లా రామారావు
కార్యవర్గ సభ్యులు

సూర్యాపేట కేంద్రంలో ఆదివారం జరిగిన టిడబ్లూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలో ఎన్నికైన నవతెలంగాణ విలేకర్లు

### జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక..


ఐతబోయిన రాంబాబు


బుక్క రాంబాబు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జె జఫ్) జిల్లా అధ్యక్షులుగా ఐత బోయిన రాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శిగా బుక్క రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎస్ కె.జానీ,చల్లా రామారావు, ధరావత్ రవీందర్ నాయక్,సంయుక్త కార్యదర్శులు ఎరుకల సైదులు గౌడ్, టేకుల సుధాకర్,వంగాల వెంకన్న, కుర్ర గోపి, బి శ్రీనివాస్, తొట్ల ఉపేందర్, కోశాధికారిగా పాల్వాయి యామిని,జిల్లా కార్యవర్గ సభ్యులుగా రావుల రాజు,లింగమూర్తి, శ్యామ్, జగదీష్, అజయ్, పరమేష్, గుడిపూడి ప్రభాకర్, రెడ్డి బిక్షం రూథర్, శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సలిగంటి పుల్లయ్య, పి వెంకట్ రెడ్డి, బత్తిని వెంకటేష్,నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా సట్టు శ్రీను, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా పాల్వాయి జానయ్యను, రాష్ట్ర కమిటీకి నాయిని శ్రీనివాసన్ పంపాలని కమిటీ తీర్మానించింది. తెలంగాణ బ్రాడ్కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా లింగాల సాయి గౌడ్, కార్యదర్శిగా నందిపాటి సైదులు, కోశాధికారిగా వేల్పుల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా వెలుగు సైదులు, సహాయ కార్యదర్శిగా పుట్ట రాంబాబు,నాయిని రమేష్ లింగయ్యను ఎన్నుకున్నారు.




## కండీషన్స్ లేని రుణమాఫీ కావాలి

- 29న రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాలు ఎదుట ధర్నాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రైతురుణమాఫీ రాజకీయరంగు పులుముకుందని, కండీషన్స్ లేని రుణమాఫీ కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావుల మధ్య సవాళ్ల ప్రతి సవాళ్లుగా మారిందన్నారు. రైతులెవరికీ రాజీనామాలతో అవసరం లేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తే చాలన్నారు. తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. పొలిటికల్ మైలేజ్ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అయినట్లు ప్రకటించి సీఎం వచ్చి అబద్ధాలు ఆడారన్నారు. దీనికి ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటనలే నిదర్శనమన్నారు. సీఎం చాలెంజ్‌లు పూర్తయ్యాయి తప్ప ఆగస్టు 15 నాటికి రుణమాఫీ కాలేదన్నారు. రూ.31 వేలకోట్ల రుణాల మాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు రూ.22వేల కోట్లు మాఫీ అయినట్లు సీఎం అబద్ధపు ప్రకటన చేశారని ఆరోపించారు. ఎస్‌ఎల్‌బీసీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు మాత్రమే జమైనట్లు ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 45 లక్షల మంది రైతులున్నారని, వీరికి రూ.49వేల కోట్లు మాఫీ చేయాలని తెలిపారు. కానీ ప్రభుత్వం రూ.31వేల కోట్లు మాత్రమే తేల్చిందన్నారు. రాష్ట్రంలోని 40 బ్యాంకుల్లో 5,742 బ్రాంచీల్లో 41,78,892 మంది రైతులు అప్పులు తీసుకున్నారని తెలిపారు. మాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడానికి ప్రభుత్వం 31 రకాల సమస్యలు అడ్డువచ్చినట్లు సాకు చెబుతోందన్నారు. సుమారు 15 ఏళ్లుగా తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వలేదని ఆ నిబంధన రుణమాఫీకి తీసేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40శాతం మందికే రుణమాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులుంటే వివిధ కారణాలతో కేవలం 42 లక్షల మందికే రుణాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం రెండు విడతలుగా రూ.35,240 కోట్ల రుణమాఫీ చేసినా దానిలో రూ.21,800 కోట్లు వడ్డీల కిందనే జమ చేసినట్లు వివరించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 29 న జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# భారంగా మారుతున్న పంటల సాగు

నవతెలంగాణ-మునగాల



రైతులకు పంటల సాగు భారంగా మారుతోంది. అన్ని రకాల పెట్టుబడుల ధరలు పెరగటంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. విత్తనాలు మొదలు పంటలు కోతకు వచ్చే వరకు వేలకు వేలు ఖర్చులు అవుతున్నాయని రైతులు అంటున్నారు. గతంతో పోలిస్తే వరి పంటలు సాగు కష్టంగా మారిందని రైతులు తెలుపుతున్నారు.

**సాగులో భారీగా పెరిగిన పెట్టుబడి వ్యయం**

గత కొంత కాలంగా వ్యవసాయ పెట్టుబడి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక ఎకరానికి వరి పంటల సాగుకు అవసరమైయ్యో ధరలను పరిశీలిస్తే విత్తనాలు 10 కిలోలు వెయ్యి రూపాయలు. దుక్కిదున్నే ట్రాక్టర్ కిరాయి ఆరు సాళ్లకు 6వేలు. గొర్రు కిరాయి వెయ్యి. డీఏపీ ఎరువు రెండు బస్తాలు రూ.27 వందలు, ఎఫ్ 20 న్యూట్రిన్ బస్తా వెయ్యి. నాటు కూలీలకు గుండు గుత్తాగా 4వేలు, వరాలు శుభ్రం చేసి నారు పంచిన లేబర్‌కు 15వందలు, యూరియా(నత్రజని) 2బస్తాలు రూ.536, కల్పు మందు లేక కూలీలకు రూ.2వేల నుంచి రూ.2500, సస్య రక్షణ చర్యలు (పురుగు మందుల పిచికారి)కి 3థఫాలకు సుమారు 5నుంచి ఆరు వేలు, వరి కోత యంత్రానికి టైర్లు బండికి గంటకు 2వేలు, చైను మిషన్ అయితే 3వేలు తీసుకుంటున్నారు. ఎకరం మాగాణి నూర్పిడికి గంట నుంచి గంట పావు నిమిషాల వరకు టైం పడుతుంది. మొత్తంగా ఒక ఎకరానికి 20 నుంచి 25వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయి. ఇంకా రైతు శ్రమను లెక్కించను లేదు.

**రైతు భరోసా కోసం పడిగాపులు..**

రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2018 నుంచే రైతులకు రైతు బంధు పథకం అందించింది. పెట్టుబడి సహాయం కింద మొదటగా ఎకరానికి 4వేలు అటు తరువాత 5వేలు అందించింది. 2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వ చ్చింది.ఎన్నికల మానిఫెస్టో లో ఆ పార్టీ రైతులకు వ్యవసాయ పెట్టు బడి సహాయంగా సీజన్ కు 7500. రెండు సీజన్లకు రూ.15వేలు అందిస్తామని భరోసా కల్పించింది. ఇంకా కౌలు రైతులకు కూడా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. గత యాసంగిలో మాత్రం ఎకరాని 5వేల చొప్పున అందించినా ప్రస్తుత వానాకాలంలో రైతు భరోసా ఊసే లేక పోవటంతో రైతులు విస్మ యం వ్యక్తం చేస్తున్నారు. వానకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా రైతు భరోసాకు అతి గతి లేకుండా పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పథకం అర్హులైన రైతులకే అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఇందుకోసం విధి విధానాలు రూపొందించేందుకు రైతులు రైతు సంఘాలతో ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టడంతో రైతు భరోసాలో తీవ్ర జాప్యం నెలకొంది. దీంతో రైతులు పెట్టుబడుల కోసం ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తూ నష్టపోతున్నారు. వెంటనే రైతు భరోసాను అందించి ఆదుకో వాలని రైతులు కోరుతున్నారు.

## సుప్రీం తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు



నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు అయింది అని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి మాలల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మొన్న భారత్ బంద్‌లో చాలామంది ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బందులో పాల్గొన్న మిత్రులకు జై భీమ్ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలయిందని జై శ్రీ పటేల్ అనే న్యాయవాది ఈ తీర్పును సమీక్షించాలని కోరారని అన్నారు. ఎస్సీ ఎస్టీ ల రిజర్వేషన్ల విషయంలో 1958 నాటి ఉత్తర్వులను సవరించే అవకాశం పార్లమెంటుకు తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. ఆర్టికల్ 341, 342 మాత్రమే ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకువెళ్లారన్నారు. గత 75 సంవత్సరాల లో ఉమ్మడి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ కులాలు 34 ఎస్టి కులాలు ప్రతి కులం వారు విద్య, వైద్య ఉద్యోగ పరిశ్రమలు ఆర్థిక వ్యవసాయం రాజకీయం రంగాలలో అభివృద్ధి సంక్షేమం సాధించిన ఫలితాలను సర్వే నిర్వహించి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో 59 ఎస్సీ కులాలు, ఎస్టి వారికి అన్ని రంగాలలో సమన్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టి వర్గాలలో అత్యంత వెనుకబడిన కులాల వారికి సమన్యాయం చేయుటకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు, సందీప్, మాల నాయకులు కాటమల్ల మాణిక్యరావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, సాల్మన్, గడ్డి దిలీప్, దావీద్, బాబు, రూబెన్, సిహెచ్ రంజిత్, మద్దెలదీప్, కిరణ్, తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే సామేల్ వినతి

నవతెలంగాణ-నాగారం



తుంగతుర్తి నియో జకవర్గంలో నూత నంగా ఏర్పడిన నాగారం మద్దిరాల అడ్డగూడూరు మండలాలలో ప్రజా పాలన కోసం ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు కు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు లింగయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ భవనాల ఏర్పాటు ను విస్మరించి స్వలాభమే ధ్యేయంగా పనిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్నెబోయిన వెంకట భిక్ష జాజుల వీరయ్య నాతి వీరమల్లు ఇంద్రసేనారెడ్డి సోమయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భజన మండలి విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-హుజూర్ నగర్

రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి భజన పోటీలు స్థానిక సాయిబాబా కళ్యాణమండపం నందు ఆదివారం జరిగాయి అనంతరం భజన మండలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో భజన పోటీల నిర్వాహకులు బాచి మంచి కొండయ్య చప్పిడి బిక్షం ఆకుల రాము దొంతగాని సత్యనారాయణ గోవింద్ పాల్గొన్నారు.

## లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఐఎంఏ జిల్లా నాయకులు డాక్టర్ రమేశ్‌చంద్ర

నవతెలంగాణ-సూర్యాపేట




దేశంలో సంచలనం సృష్టించిన కలకత్తా ట్రైనీ డాక్టర్ మృతికి కారణమైన అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఐఎంఎ సూర్యాపేట పూర్వ కార్యదర్శి ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ చంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తా ట్రైనీ డాక్టర్ మృతికి కారణమైన అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక ఎంవీయన్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటిన భారత దేశంలో మహిళల పై రోజు రోజుకు అత్యాచారాలు, హత్యలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని అయన అవేదన వ్యక్తం చేశారు.సుప్రీం కోర్టు సుమోటగా కేసు తీసుకునే వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఊగిసలాట ఆడిందని అయన విమర్శించారు. దేశంలో వైద్యులకే కాదు, సామాన్యులను మొదలుకోని కవులు, కళాకారులు, అభ్యుదయ రచయితలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మెడికో చదువుతున్న విద్యార్థులకు మెడికల్ కళాశాలలో సరైన రక్షణ లేదనీ, ట్రైనీ డాక్టర్‌లకు సరైన విశ్రాంతి రూమ్స్ కూడా ఉండవని అన్నారు. చనిపోయిన ట్రైనీ డాక్టర్ ఎఫ్ఐఆర్ చేయకుండా శవపరీక్ష చేశారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర రక్షణ చట్టం తేవాలని అయన డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.నిర్భయ చట్టం లాంటి ఎన్ని చట్టాలు ఉన్న ఫలితం లేదన్నారు. నేడు కేంద్రం లో ఉన్న బీజేపీ మూల సిద్ధాంతం లోనే మహిళలు అంటే హీనంగా చూసే సంస్కృతి ఉందన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థి సంఘ నాయకులు డాక్టరు పృథ్వీ అజయ్, సాహెబాజ్ మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ మృతికి నిరసనగా నిరసన కార్యక్రమాన్ని సుప్రీం కోర్టు ఆదేశాను సారం తాత్కాలికంగా వాయిదా వేశామని డాక్టరు కుటుంబానికి న్యాయం జరగక పోతే తిరిగి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందన్నారు. డాక్టరు మృతికి అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్ష వేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. రాములు మాట్లాడుతూ బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాతనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మృతి రాలి కుటుంభానికి 5 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబము లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీ, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జే. నర్సింహా రావు లు మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ మృతితో నైన మహిళా రక్షణ చట్టం తేవాలని వారు కోరారు.ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. సైదమ్మ, వైద్య విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ కె సజాద్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చట్టం తెచ్చే వరకు అన్నీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేయాలి అని అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా సీఐటీయూ నాయకులు ఎం,శేఖర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ టీచర్స్ యునియన్ జిల్లా కార్యదర్శి బొలిషెట్టి భాస్కరమ్మ, నాయకురాలు మంజుల, వల్లపు దాసుసాయి కుమార్, కోడిఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి


నవతెలంగాణ-సూర్యాపేట



ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలతో జిల్లాలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఇంద్రవెల్లి ముత్యాలమ్మ పండుగ సందర్భంగా ఆదివారం స్థానిక తాళ్లగడ్డ లోని దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ లతో ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని కొనియాడారు. ఈ సంవత్సరం ముత్యాలమ్మ చల్లని చూపుతో రైతులు సమృద్ధిగా పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాక్షించారు. కాగా మాజీ కౌన్సిలర్ భైరు దుర్గయ్య గౌడ్ ఇంటి నుండి దేవాలయానికి తొలి బోనాన్ని వారి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తము రెడ్డి , తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ, కొప్పుల వేనారెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్,ఆనంతుల మల్లయ్య, చెంచాల శ్రీనివాస్, దండ వెంకట్ రెడ్డి ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనువాసు ,ఎల్గురి రవి , సాజిద్ ఖాన్ , సూర్యాపేట 7 వార్డ్ ఇంచార్జి పిడమర్తి ఉపేందర్ , గంగాధరి కృష్ణ , అక్కినేపల్లి సైదులు, వీరమళ్ళ రవి ,గౌస్, శ్రీకాంత్, చోటే భాయ్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ద్వారకుంట శివారులో ద్వారకుంట గ్రామానికి చెందిన పిట్టల రాముడు (32) ఈనెల 20న తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎఫ్ సి ఐ గోడం వద్దకు రాగానే వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రాముడు కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు ఓ ప్రైవేట్ ఆస్పత్రి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఏఎస్ఐ ఇస్మాయిల్ తెలిపారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఆగస్టు 26, 2024 | www.navatelangana.com



## 27న చలో కలక్టరేట్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి



**నవతెలంగాణ-రామన్నపేట**

రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న కలక్టరేట్ ముందు నిర్వహించే మహాధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో చలో కలెక్టరేట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రిభువనగిరి జిల్లాలో మూడు దశల్లో ఇప్పటికీ 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు.రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలని, సాంకేతిక సమస్యలతో మాఫీ కాని రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కాని రైతులు జిల్లావ్యాప్తంగా అధికసంఖ్యలో కదిలిరావాలని కోరారు.

## బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్

**నవతెలంగాణ-భువనగిరి**

అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డిని మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, ఫైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శించారు.ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులతోనూ హరీశ్‌రావు మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పారన్నారు.



# ఆ ఊరికి రోడ్డుంది...కానీ ప్రయాణమే కష్టం..

**నవతెలంగాణ-రామన్నపేట**



రామన్నపేట మండలంలో అనేక గ్రామాల మధ్య ఉన్నాయనేది వాస్తవం. రామన్నపేట మండలంలోని మునిపంపుల - లక్ష్మాపురం గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్డు కొన్ని దశాబ్దాలుగా అస్తవ్యస్తంగా మారి రవాణాకు యోగ్యం లేకుండా పోయింది. మట్టి రోడ్డుగా ఉన్న ఈ రహదారి క్రమేణ పెద్ద పెద్ద గుంతలుగా మారి నడవలేని పరిస్థితికి నెలకొంది. ఈ దారి వెంట రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్తూ ఉంటారు. గీత కార్మికులు తాటి చెట్టుకు మెరపెట్టడానికి కల్లు గీయడానికి, మత్స్యకారులు చేపలు పట్టడానికి, సైకిల్ ఇతర ద్విచక్ర వాహనాలపై వెళుతుంటారు. వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల కోసం నడుచుకుంటూ వెళ్తారు. కానీ వారి అందరి పరిస్థితి ప్రస్తుతం ఇబ్బందికరంగా మారింది. రెండు గ్రామాల మధ్య ప్రయాణం మరింత దుర్భలమని చెప్పాలి.ఈ రోడ్డును పునరుద్ధరించాలని తారు రోడ్డుగా



మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఎప్పుడూ ఒకసారి స్పందించిన అధికారులు అక్కడక్కడ గుంతల్లో మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారే గాని శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ దారి వెంట మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని కూడా భక్తులు వెళ్తూ ఉంటారు.ఈ దారికి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా గ్రామాల ప్రజలు వృత్తిదారులు రైతులు కోరుతున్నారు.

**సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

లక్ష్మాపురం - మునిపంపల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా మారిన మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని, ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా సీపీఐ(ఎం) మునిపంపులగ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి రిలే నిరాహార దీక్షలను నిర్వహిస్తున్నారు.రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగానే అప్పటికప్పుడు స్పందించిన అధికారులు,కాంగ్రెస్ గ్రామనాయకులు తాత్కాలికంగా గుంతలలో మట్టి పోసి మరమ్మతులు నిర్వహిస్తున్నారు.బీటీరోడ్డు కోసం పోరాటం చేస్తుంటే కేవలం మట్టి పోసి చేతులు దులుపుకుంటున్నారని స్థానిక బోటిమీదగూడం ప్రజలు అడ్డగించి వాదించారు.మట్టి పోయడం మంచిదే కాని శాశ్వత పరిష్కారం రోడ్డు రావడం కోసం అందరి కృషి ఉండాల్సిన అవసరం ఉన్నది.



**మునిపంపుల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి..**

మునిపంపుల నుండి లక్ష్మాపురం వెళ్ళే రహదారి దశాబ్దాల కాలంగా పాలకుల చిన్న చూపుకు నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. బోటిమీదగూడంలో స్థిర నివాసం ఏర్పరచుకుని జీవనం గడుపుతున్న గ్రామ ప్రజలు.పాలకులు,ప్రభుత్వాలు మారుతున్నా అత్యంత అధ్వానంగా తయారైన మట్టి రోడ్డు రూపురేఖలు మారలేదు.బోటిమీదగూడంలో సుమారుగా 250 మంది జనాభా జీవనం గడుపుతూ ప్రతి చిన్న అవసరానికి గ్రామంలోకి రావాల్సి ఉంటుంది.ఇదే దారివెంట లక్ష్మాపురం నుండి ఈ ప్రాంత ముఖ్యమైన దేవస్థానం వేములకొండకు పరిసర గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి.వర్షాలు అధికంగా వచ్చి చెరువు అలుగులు పోసినప్పుడు,రాచకాల్వ కట్ట తేగినప్పుడు చెరువు అలుగుల కింద వంతెన లేక తాటిచెట్లు ఎక్కాలన్నాపశువులకు మేత వేయాలన్నా రామన్నపేట నుండి లక్ష్మాపురం ద్వారా రావాల్సాన పరిస్థితి ఏర్పడింది.ప్రతి సంవత్సరం వర్షాలు పడినప్పుడు నేలంతా చిత్తడిగా మారి గుంతలు ఏర్పడితే గ్రామ ప్రజలు ఆగ్రహానికి గురైనప్పుడల్లా పంచాయతీ పాలకవర్గం లేదా వ్యక్తుల ద్వారా కంటితుడుపుగా గుంతల్లో మట్టి పోయించడం వచ్చిన కాంట్రాక్టు డబ్బుల్లో కమీషన్లు మెక్కడం మళ్ళి ఆ విషయం ప్రభుత్వం దృష్టికి పోకుండా ఎవరూ పోరాటం చేయకుండా రోడ్డు మంజూరైందని అబద్ధపు ప్రచారం చేయడం పరిపాటిగామారింది. ఈ రోడ్డు కేవలం మునిపంపులకే పరిమితం కాకుండా ఉత్తటూరు శివారు నుండి ఇస్కిళ్ళ వయా మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు నాలుగు గ్రామాల ప్రజలకు కీలకమైనది.నకిరేకల్ నియోజకవర్గంలో గతం నుండి ఎక్కడేక్కడో చిన్న చిన్న గ్రామాలకు లింకు రోడ్లు బిటి రోడ్లుగా మంజూరయినవి కాని మన రోడ్డుకు కనీసం ప్రతిపాదనలు కూడా పంపకపోవడం మన గ్రామంపై పాలకులకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది.నిధులు వస్తే మొదటగా ఈ రోడ్డుకే మంజూరు చేయాలి సమస్య వెంటనే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుంది.

**మాకు ఈరోడే దిక్కు... లొట్లు పలుగుతున్నాయి.**
**గీత కార్మికుడు కుక్కదపు స్వామి**



నిత్యం గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కాలంటే ఇదే ప్రధాన రహదారి దారంతా గుంతలమయమై కల్లు లొట్లు పగులుతున్నాయి. అలుగులు ఎక్కువగా పోస్తేవరద ఉధృతికి వాగు దాటలేక చెట్లు ఎక్కే పరిస్థితి లేదు.తాటిచెట్లు ఎక్కకపోతే, మేరా పెట్టకపోతే ఆ చెట్టు ఎండిపోతది. గీత కార్మికులు, రైతుల సమస్య దృష్టిలో పెట్టుకుని బీటీ రోడ్డు వేసి, అలుగుల్లో బిడ్జి నిర్మాణం చేపట్టాలి.

## చిరువ్యాపారుల సౌకర్యార్థం మడిగెలను వెంటనే నిర్మించాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలకేంద్రంలో వ్యాపారుల సౌకర్యార్థం ఆలేరు రైల్వేస్టేషన్ ముందు తొల గించిన మున్సిపాలిటీకి చెందిన మడిగెలను వెంటనే నిర్మించాలని వర్తక సంఘం ఆలేరు మండల నాయకులు సముద్రాల సత్యం మున్సిపల్ అధికారులను, ప్రజా ప్రతి నిధులను ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మడిగెల నిర్మాణంతో చిరు వ్యాపా రులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తొలగించిన నాటి నుండి మడిగెల నిర్మాణంపనుల కొరకు పాలకులు ,అధికారులు చర్యలు తీసుకోలేదని చెప్పారు.మడిగెల అంశంపై రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్తామన్నారు.మడిగెల నిర్మాణంతో యువతకు ఉపాధిఅవకాశాలు పెంపొందించబడతాయన్నారు.



## భవన నిర్మాణ కార్మికుడు కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు

**నవతెలంగాణ-రామన్నపేట**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భవన నిర్మాణకార్మికుడు చిప్పలపల్లి కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు కోరారు.ఆదివారం రామన్నపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కిష్టయ్య భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబానికి రూ.7వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా గొరిగె సోములు మాట్లాడుతూ కిష్టయ్య మృతి కార్మికసంఘానికి తీరని లోటన్నారు.భవన నిర్మాణ వృత్తిపై జీవనం గడుపుతూ జీవిస్తున్న కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం మండలఅధ్యక్షులు వంగాల మారయ్య కార్యదర్శి జుంపాలమహేష్, పట్టణఅధ్యక్షుడు రాసాలరమేష్,సీఐటీయూ మండల నాయకులు నకిరేకంటి రాము,గొల్లూరినాగరాజు,కోయగూరిభిక్షం, గొరిగె మల్లేష్ పాల్గొన్నారు.



## బీపీ మండల్ స్ఫూర్తితో కులగణనను సాధించుకుంటాం

**నవతెలంగాణ-రాజపేట**

బీపీ మండల్ స్ఫూర్తితో కులగణనను సాధించుకుంటామని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు.ఆదివారం బీసీ రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరిప్రసాద్‌మండల్ 106వ జయంతిని పురస్క రించుకొని మండలకేంద్రంలోని గాంధీకూడలిలో బీసీసంఘాల ఆధ్వర్యంలో ఆ మహ నీయుని చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నేతలు చిమ్మి సత్య నారాయణ, బాల్దశ్రీకాంత్, గౌడసంఘంనాయకులు బత్తినియాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

## 29న జాతీయ క్రీడా దినోత్సవం

- జిల్లా యువజన క్రీడల అధికారి కె.ధనుంజయ

**నవతెలంగాణ-భువనగిరి**

భారతీయ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చాంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 29న భువనగిరి లో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కే.ధనుంజయ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకుపరుగుపందెం, నడక, లెమన్ అండ్ స్పూన్, షాట్ పుట్, చదరంగం, బ్యాడ్మింటన్ పురుషులకు పరుగు, నడక, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇండోర్‌స్టేడియాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివిధ పోటీల్లో పాల్గొనడానికి ఈనెల 27వ తేదీ ఐదు గంటల లోపు వాట్సాప్ నెంబర్ 8309992451కు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



## మన్‌కీ బాత్ ప్రోగ్రాంలో పాల్గొన్న నాయకులు

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాంను బీజేపీ మండల శాఖ అధ్యక్షులు చిర్కా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మన్ కీ బాత్ ప్రోగ్రాంను వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు నాగువినోద్‌కుమార్, మాటూరి అనిల్‌గౌడ్, మండలకార్యదర్శి ఎనబోయినమహేష్, బూత్ అధ్యక్షులు ఎంకర్ల రవి, వినయ్, నరేష్ పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలకు ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం

- పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్**

తెలంగాణ ప్రజలకు ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరుకున్నానని తెలిపారు.ఆదివారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో బోనాల పండుగనుపురస్కరించుకుని కొండాలమ్మ తల్లికి తెలంగాణ బీర్ల అయిలయ్య,అనిత దంపతులు బోనం సమర్పించారు.మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని, కొండాలమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన బండ్ల బోనం కార్యక్రమాన్నీ ట్రాక్టర్ నడుపుతూ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరిగౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల నాయకులు కళ్లెం జహంగీర్, దుంబాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగ విరమణ కార్యక్రమం

**నవతెలంగాణ-అడ్డగూడూరు**

అడ్డగూడూరు మండల కేంద్రంలోని రైతువేదికలో అంగన్వాడీటీచర్లు, ఆయాల ఉద్యోగవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనేక సంవత్సరాల నుండి అంగన్వాడీ టీచర్లుగా , ఆయాలుగా సేవలందించిన అంగన్వాడీ టీచర్లు ఎం.ఉపేంద్రమ్మ, టి.పుష్పమ్మ, ఎం.మురళమ్మ,జై.లలిత, నిర్మల ప్రకాష్,కే.అంజమ్మ,అంగన్‌వాడీ ఆయాలు ఈ.అంజమ్మ, సిహెచ్ లింగమ్మ లకు అంగన్వాడీ సూపర్వైజర్లు టీచర్లు పూలమాలలేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మధురమ్మ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో బోనాలు

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**

శ్రావణ చివరి ఆదివారం సందర్భంగా భువనగిరి పట్టణంలో 23వ వార్డు ఇందిరానగర్ లో పోచమ్మ తల్లి మారమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి గ్రామదేవతలకు స్థానిక కౌన్సిలర్ పడగల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ఊరేగింపులతో అమ్మ వార్లకు బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బర్రె మహేందర్, గాయపాక స్వామి, రమేష్, వెంకటేశ్వర్లు,,నరేష్ ,మధు, మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదు

**నవతెలంగాణ-రామన్నపేట**

పాలకులు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.ఆదివారం మండలంలోని మునిపంపుల గ్రామం నుండి లక్ష్మాపురం వరకు బీటీ రోడ్డు వేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి సమస్యపై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దీక్షలు విరమించేది లేదని తెలిపారు. స్వచ్ఛందంగా ప్రజలు పోరాటం చేస్తూ తమ నిరసనను తెలియజేస్తుంటే మూడు రోజుల నుండి ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించడం లేదన్నారు. ప్రజాపాలనంటే ఇదేనా అని ప్రశ్నించారు.నిత్యం వందలాది మంది నడిచే రోడ్డును బీటీరోడ్డుగా మార్చి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలన్నారు.అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.మూడో రోజున బోటిమీదగూడెం వాసులు దీక్షలో స్వచ్ఛందంగా కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,శాఖ కార్యదర్శి తొలుపునూరిశ్రీనివాస్, నాయకులు జోగుల శ్రీనివాస్,యండి మైనొద్దీన్, ఉంద్రాతి నర్సింహ, గునుగుంట్ల సత్యనారాయణ, జితేందర్, చంద్రశేఖర్, సిరిశాలయాదగిరి, నోములరమేష్, మేడిభాషయ్య, గంటెపాక శివ కుమార్, నరేష్,ఎడవెల్లి పెద్దఎల్లయ్య, మేకల రామచంద్రు, మేకలకుమార్, సిరిశాలస్వామి, సుధీర్ పాల్గొన్నారు.

## చందుపట్లలో ఉచిత మెగా వైద్యశిబిరం



**నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్**

మండలంలోని చందుపట్ల గ్రామంలో భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్యేహాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 111వ ఉచిత మెగావైద్య శిబిరం చిదరకంటి మైసయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సిద్ధిరాములు ఆదివారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో ఆర్యే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్‌కుమార్ గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక సమస్యలు వాటికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు , డెంగ్యూ విషజ్వరాలు నియంత్రణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామప్రజలకు వివరించారు. పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సిద్ధిరాములు,టీఎస్పీఎస్ ఛైర్మెన్ మందడిలక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నం పాండు, మాజీ ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 'రాజా మార్కండేయ' టైటిల్ లోగో విడుదల

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

యువ ప్రతిభాశాలి బన్నీ అశ్వంత్‌ను దర్శకుడుగా పరిచయం చేస్తూ, శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్స్ పతాకంపై శ్రీధర్ సామ వెంకట్ గౌడ్ పంజాల సంయుక్తంగా ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్న చిత్రం టైటిల్ ప్రకటన, లోగో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో అత్యంత కోలాహలంగా నిర్వహించగా జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు ఆదివారం హాజరయ్యారు."రాజా మార్కండేయ" అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి "వేట మొదలైంది" అన్నది ట్యాగ్ లైన్. తేజస్ వీరమాచినేని - అక్షయ రోమి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీనివాస్ గౌరిశెట్టి - బన్నీ అశ్వంత్ సహ నిర్మాతలు. వైశ్య ప్రముఖులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిధిగా, ప్రముఖ నిర్మాతలు ప్రతాని రామకృష్ణ గౌడ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, గంగపురం పద్మగౌడ్, నవీన్ మాచర్ల విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.కంటెంట్ బాగుంటే... చిన్న చిత్రాలు కూడా కోట్లు కొల్లగొడుతున్నాయని, 'రాజా మార్కండేయ'ఆ చిత్రాల కోవలో చేరాలని సుమన్ ఆకాంక్షించారు. సినిమా చిత్రీకరణ 90 శాతం పూర్తయిందని పేర్కొన్న దర్శకనిర్మాతలు.. ఈ చిత్ర రూపకల్పనలో సహాయసహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తెరకెక్కిస్తున్న రాజా మార్కండేయ" సంచలన విజయం సాధించి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు తీసుకురావాలని అతిధులు అభిలషించారు. చిత్రానికి నిర్మాతలు శ్రీధర్ సామ , వెంకట్ గౌడు పంజాల, కథ, స్క్రీన్ ప్లే , దర్శకత్వం బన్నీ యశ్వంత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేష్, లయన్ సామ శ్రీధర్ గుప్తా, సామ ప్రశాంతి, సర్దార్ పంజాల వెంకట్‌గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, వంగపల్లి అంజయ్యస్వామి, వడ్డె మహేశ్వరి, పేరం నవీన్ కుమార్, రాధ, గ్రంథం శ్రీనివాస్ నాయుడు, సూర్యతేజ, సామ నరేష్, సూర్య ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి పీఆర్ఓ ధీరజ్-అప్పాజీ, పోస్టర్ డిజైనర్: పవన్ నాయుడు, సహాయ దర్శకులు: శంకర్, బ్రహ్మా నాయుడు, ఆర్ట్ డైరెక్టర్: మోరిశెట్టి మణిదీప్, సినిమాటోగ్రఫీ: సాయి, సహాయకుడు: సామా నరేష్, గౌరవ సలహాదారుటీ ఉప్పల శ్రీనివాస గుప్తా, వంగపల్లి అంజయ్యస్వామి, సహనిర్మాతలు: శ్రీనివాస్, గౌరిశెట్టి, బన్నీ అశ్వంత్, కో-ఆర్డినేటర్స్ పేరం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు దూదిగాం మధు మృతి

**నవతెలంగాణ-నూతనకల్**

మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిగా మధు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తోణుకునూరు సైదులు గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు మృతదేహంపై కాంగ్రెస్ జెండాను కప్పి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు కుటుంబ పెద్ద దిక్కు అకస్మాత్తుగా మృతి చెందడంతో భార్యా పిల్లలు దిక్కుతోచని స్థితిలో రోదిస్తూ ఉన్న తీరు గ్రామ ప్రజల్ని కంటతడి పెట్టించింది. సంతాపం తెలిపిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట చంద్ర రెడ్డి నాయకులు పాల్వాయి పరుశరాములు చూడి విజయ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**నవతెలంగాణ-నూతనకల్**

ఇటీవల మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల అక్షిత అనారోగ్యంతో మృతి చెందింది ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల జానయ్య, బొడ్డు వెంకటేశ్, ఏర్పుల మల్సూర్, ఏర్పుల రంగయ్య, బొమ్మకంటి విజయ్, ఏర్పుల సురేందర్, ఏర్పుల వెంకన్న, ఏర్పుల జానయ్య, ఏర్పుల ఉప్పలయ్య, ఏర్పుల రాములు. తదితరులు పాల్గొన్నారు

# నిర్వీర్యం అవుతున్న విద్యావిధానం

- ఒక్కొక్కటిగా మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలు
- మూతబడిన నాయినవానికుంటతండా పాఠశాల
- ఇప్పటికి 18 పాఠశాలలకు తాళాలు
- 12 గిరిజన తండాల పాఠశాలలు మూత



**నవతెలంగాణ-పెద్దవూర**

రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా దృష్టి సారించిందని చెప్పుకుంటున్నా ఎక్కడ కూడా దృష్టి సారించినట్టు కనిపించడం లేదు. అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడ్తామని 20-25 నూతన విద్యా సంవత్సరంలో మూతబడిన బడులను తెరిపించేందుకు క్షేత్రస్థాయిలో జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది.కానీ మూతపడిన పాఠశాలలు ఏ ఒక్క పాఠశాలను కూడా విద్యాధికారులు తెరిపించలేక విఫలమయ్యారని మండలంలో చర్చ జరుగుతుంది.పెద్దవూర మండలవ్యాప్తంగా మొత్తం 68 పాఠశాలలు ఉండగా అందులో ఉన్నత పాఠశాలలు 09,ప్రాథమికోన్నత పాఠశాలలు 04,ప్రాథమిక పాఠశాలలు 55 ఉన్నాయి.రెండు రోజుల కింద నాయినవానికుంటతండా పాఠశాల మూత పడింది. ఇక్కడి టీచర్‌ను పెద్దవూరకు డిప్టేషన్ పై పంపించారు. ఈ పాఠశాలతో కలిపి 19 పాఠశాలలు ఇప్పటికి మూతపడ్డాయి.

**మూతపడిన పాఠశాలలు**

మూతపడిన పాఠశాలలను పరిశీలిస్తే లింగంపల్లి, మళ్ళావానికుంట తండా, ఏనేమీదితండా, చింతపల్లితండా, గేమ్యానాయక్‌తండా, రామన్నగూడెంతండా, సుద్దబాయితండా,సాగర్‌లో 04 ప్రాథమిక పాఠశాలు,మర్రిపురితండా, కోమటికుంటతండా, రామన్నగూడెం, నాయినవానికుంట, నాయినవానికుంటతండా, కొత్త జయరాంతండా,పాత జయరాంతండా, జాగ్రమ్ తండా,అందులో 12 పాఠశాలలు గిరిజన తండాలకి చెందినవే..ఇంకా నాలుగైదు పాఠశాలలు మూతకు సిద్ధంగా వున్నాయి అందులో మూడు తండాలు ఉన్నట్లు తెలుస్తుంది.పాఠశాలలు మూత పడకుండా మంచి విద్యాబోధన చేయిస్తే కొన్ని పాఠశాలలైన సజావుగా నడిచేవని,మూత పడేవి కావని గ్రామాల్లో చర్చ జరుగుతుంది. మూతపడిన పాఠశాలలు తండాలకు చెందినవి ఎక్కువగా వున్నాయి.ఈ విద్యాసంవత్సరం నాయినవాని కుంట, నాయినవానికుంట తండా, కొత్తజయరాం తండా పాతజయరాం తండా, గేమ్యానాయక్‌తండా, రామన్నగూడెం పాఠశాలలు మూత పడ్డాయి.

**అసలు పెద్దవూర మండలంలో ఏం జరుగుతుంది..?**

సాగర్ నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా పెద్దవూర మండలంలోనే అతధికంగా 18 పాఠశాలు మూతపడ్డాయి. 05 ఏండ్ల నుంచి పర్మినెంట్ ఎంఈఓ లేక పోవడం,ఒక్కో ఎంఈఓ మూడు నాలుగు మండలాలు, కొంతమంది ఎంఈ ఓలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూనే మరో వైపు మూడు, నాలుగు మండలాలకు ఎంఈఓలుగా పనిచేస్తుండడం, పర్యవేక్షణ లేకపోవడం,గ్రామాల్లో తండాలలో విద్యావిధానంపై అవగాహన కల్పించకపోవడం, జిల్లా విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పాఠశాలల్లో శుభ్రంచేసే వాళ్లు లేకపోవడం,కనీస మౌలిక వసతులు కల్పించక పోవడం, కొన్ని పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగించ పోవడం,ఆడుకునేందుకు ఆట వస్తువులు లేకపోవడం,పాఠశాలలో సరైన వసతులు తాగునీళ్ళు, బోధనా సిబ్బంది కొరత,ఉపాధ్యాయులు తరచూ ఆలస్యంగా విధులకు హాజరుకావడం, కొంతమంది మాత్రమే సమయపాలన పాటిస్తుండడం, తో మండలంలో పాఠశాలలు మూతపడుతున్నాయని చర్చ జరుగుతుంది.పర్మినెంట్ ఎంఈఓ ఉంటే ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తుంటే ఉపాధ్యాయులు ఉత్సాహంతో విద్యాబోధన చేసేవారు.కానీ పాఠశాలలను పట్టించుకునే వారే లేక మండలం విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందని కూడా చర్చ జరుగుతుంది.జిల్లా విద్యాశాఖాదికారులు పర్యవేక్షణ లేక పోవడం,ఎప్పుడో చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నారే తప్పు సమస్యలు పరిష్కరించడం లేదనే వాదన వినబడితుంది.ఏకోపాధ్యాయ పాఠశాలలు పరిస్థితి మరీదారుణంగా ఉంది. టీచర్ సెలవు పెడితే ఆరోజు మూతే.

**అందుబాటులో లేని డిజిటల్ విద్య**

ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ విద్య అందుబాటులో లేకపోవడంకారణంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. పెద్దవూర జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గతంలో 800 మందివున్న విద్యార్థులు ఇప్పుడు 450 కి చేరింది. ప్రతిఏడాది విద్యార్థులు తగ్గిపోతున్నారు. సరైన విద్యావిధానం లేకపోవడం, పర్యవేక్షణ లోపం, వసతుల లేమి, పరిశుభ్రత వంటి లోపాలు, కొన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులే తరచూ ఆలస్యంగా రావడం,సరైన విద్యా ప్రణాళిక అందించకపోవడం వంటి కారణాలు కూడా విద్యార్థుల తగ్గుదలకు కారణాలవుతున్నాయి.ఇంకా రాబోయేరోజుల్లో మండలంలో ఎన్ని ప్రాథమిక పాఠశాలలు మూత పడతాయోనని చర్చ జరుగుతుంది.ప్రభుత్వం ఈసారి మూతపడిన పాఠశాలలను తెరిపిస్తామని విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని,అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పింది. మౌలిక వసతులు పనులు ఇంతవరకు ఏ పాఠశాలలో కూడా పూర్తికాలేదు. కానీ ఈ పనులు విద్యార్థులు వున్న పాఠశాలల్లో పనులు జరుగ వలసి ఉండగా మూత పడిన పాఠశాలల్లో పనులు జరుగుతుందండం ఏంటని ఆయా గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు పర్యవేక్షణచేసి ఇకపై ప్రభుత్వపాఠశాలలు మూత పడకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుటకు తల్లి దండ్రులు మొగ్గు చూపాలి**

**ఎంఈఓ -తరిరాము పెద్దవూర**

మండలంలో విద్యార్థులు లేక 18 పాఠశాలలు మూత పడ్డాయి.కొంతమందిని విద్యార్థులు లేక డిప్యుటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపించాం.గిరిజన తండాల పాఠశాల ఉండడం బాధాకరం.వారికి బడిబాట కార్యక్రమంలో అవగాహన కల్పించాం.అయినా వారిలో మార్పు రాలేదు.ప్రయివేట్, కార్పొరేట్ కన్నా దీటుగా ప్రభుత్వపాఠశాలల్లో ప్రభుత్వం మౌలికవసతులు కల్పిస్తున్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలి.

## ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవం



- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ పట్టణంలోని తాళ్ళగడ్డ పందిర్లపల్లి చెరువు కట్ట ముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవం, మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే ఆడపడుచులతో కలసి అమ్మవారికి బోనాలు సమర్పించి నియోజకవర్గ ప్రజలంతాఆయురా రోగ్యాలతో ఉండాలంటూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరిబాలు, యాద్గర్‌పల్లి మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్, తాళ్లగడ్డ కాంగ్రెస్ ఇన్‌చార్జి బంటు లక్ష్మీనారాయణ, మిర్యాలగూడ టౌన్ ఒకటో వార్డ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి షాగా జలేందర్‌రెడ్డి, బాసానిగిరి, శ్రీనివాసరావు, శరత్, బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం : సీఐ వెంకట్



**నవతెలంగాణ-చండూరు**

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని చండూరు సీఐ వెంకట్ సూచించారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలిమెంట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను, ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి. పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయొద్దని, జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి అని , మీ కుటుంబాన్ని సురక్షి తంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. చండూరు, కనగల్, మునుగోడు గట్టుప్పల, మండలంలో తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్నారు. మండలాలలో గంజాయి రవాణా, తాగే వారు పేరు తమకు చెప్పినట్లయితే , మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం అందించాలన్నారు.యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలన్నారు.

## 'డిండి' డీపీఆర్‌ను ఆమోదించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**మునుగోడు:**నల్లగొండ జిల్లాలో చామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకంకు డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు . ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు నారగోని నరసింహ వడ్లమూడి హనుమయ్య , యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , ఎట్టయ్య , బొందు నరసింహ తదితరులు ఉన్నారు.




## దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో ఆరుగురు సిబ్బంది సస్పెండ్

**నవతెలంగాణ-దేవరకొండ**

దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మంగ్తానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 24వ తేదీన దేవరకొండ ప్రభుత్వాస్పత్రిని అదనపు కలెక్టర్ పూర్ణచంద్రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో లేబరేటరీ, వార్డులు అపరిశుభ్రంగా ఉండడం,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు నలుగురు సానిటరీ సూపర్వైజర్లు ,ఇద్దరు వర్కర్లను సస్పెండ్ చేశారు.సస్పెండైన వారిలో శానిటేషన్ సూపర్వైజర్లు అభిషేకం, అజయ్‌కుమార్, ఎం.అమృత, జె. సీతారాంనాయక్,శానిటేషన్ వర్కర్స్ జ్యోతి, కృష్ణమ్మ ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఉత్సాహాన్నిస్తాయి

**నవతెలంగాణ-రామన్నపేట**

పూర్వవిద్యార్థుల సమ్మేళనాలు విద్యార్థుల్లో స్నేహబంధాన్ని పెంపొందించడమే కాకుండా తాము చేసే వృత్తుల్లో, పనుల్లో ఉత్సాహాన్నిస్తాయని ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 2006-07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాతఉన్నత పాఠశాలఆవరణలో ఆదివారం ఘనంగా ఆత్మీయస మ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని ఆనాటి మధురమైన జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలేసి శాలువాలతో సత్కరించారు. అంతకుముందు చనిపోయిన సహచర పూర్వవిద్యార్థులకు, మిత్రులకు, ఉపాధ్యాయులకు రెండు నిమిషాలుపాటు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, కె.శశిధర్‌రెడ్డి, స్వామి, కృష్ణారెడ్డి, ఆరిఫ్,ఫసియోద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న గవర్నర్ సోమేశ్వరాలయానికి రాక

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ఈనెల 29వ తేదీన గవర్నర్ విష్ణుదేవశర్మ ఆలేరు మండలం కొలపాక గ్రామంలో సోమేశ్వరాలయాన్ని సందర్శించనున్నారు.అంతకుముందు జిల్లాలోనిస్వర్ణగిరి, యాదగిరి లక్ష్మీనారసింహస్వామిలను దర్శించు కుంటారు.27 వ తేదీన యాదాద్రి భువనగిరిజిల్లాలో పర్యటించనున్నారు. మొట్టమొదటిసారిగా గవర్నర్ రాకతో సందర్భంగా అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు చేస్తున్నారు.అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరగాలని అధికారులను కలెక్టర్ హనుమంతుకే.జెండగే ఆదేశించారు.



## కలెక్టరేట్ ముందు రైతుల ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

**నవతెలంగాణ-శాలిగౌరారం**

రైతు రుణమాఫీ కోసం కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న రైతుల ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల బ్యాంక్ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రూపాయల బ్యాంక్ రుణాలు మాఫీ కాలేదు ఇందుకు నిరసనగా కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులు నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు రైతుల రుణాలు మాఫీ చేసే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి చల కాని మల్లయ్య నాయకులు కారింగుల వెంకన్న మక్కా బుచ్చి రాములు కల్లూరి లింగయ్య డెంకాల లింగయ్య సైదుల శ్రీను బట్ట రామచంద్రులు పాల్గొన్నారు.



## ఘనంగా కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-చిట్యాల**

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాలరెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న భూపాల్ రెడ్డి బర్త్ డే కేకు కట్ చేశారు. ఆనంతరం ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కంచర్ల శ్రీనువాస్ రెడ్డి, సుంకరి యాదగిరిగౌడ్, ఉయ్యాల నాగరాజు గౌడ్ ,దోటి బిక్షం, సాగర్ల వెంకన్న, హరిప్రసాద్, ఆడపు బిక్షం. సాగర్ల బిక్షం, సుంకరబోయిన నర్సింహ్మా ఆవుల నర్సింహ్మా, బెలిజ సత్యనారాయణ పాల్గొన్నారు.




## ఎస్సీ మోర్చా నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్‌గా నర్సింహ

**నవతెలంగాణ-చిట్యాల**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ గా చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన పొలిమేర నరసింహ ను నల్లగొండ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పెరిక ముని కుమార్ ను నియమించారు .ఈ సందర్భంగా పొలిమేర నరసింహ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నకిరేకల్ నియోజకవర్గంలో బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలో తిరిగి కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వారికి చేపట్టిన సంక్షేమ పథకాలని గడపగడపకు తీసుకెళ్లి పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## స్నేహితుని కుటుంబానికి చేయూత

**చిట్యాల:**మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ఆర్థిక చేయూతనందించేందుకు స్నేహితులు ముందుకు వచ్చారు. వారంతా కలసి సేకరించిన రూ.60 వేలను ఆదివారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జన్నపాల శ్రీను, పాకాల సత్యానారయణ. చెరుకు వెంకన్న, రవి, రాజు, స్వామి, పరమేష్, రమేష్ బాబు, స్వామి గణేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

- సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



**సూర్యాపేట:**ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి చాలా మహిమ కలిగిన దేవత అని, ఈ ప్రాంతం ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా తల్లి దీవెనలు ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తాళ్లగడ్డ లోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లగడ్డ లో ఒకప్పుడు వ్యవసాయం ఎక్కువగా వుండేదని, ఈ ప్రాంతంలో పంటలు బాగా పండాలని ప్రజలు అమ్మ వారికి బోనాలు సమర్పించి, గుడి దగ్గర నుండి వనవాసానికి బయలుదేరి వెళ్లే వారని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో తాళ్లగడ్డ గణనీయంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై వుండాలని, ఆ తల్లి అందరిని చల్లగా చూడాలని అయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బైరు వెంకన్న, పార్టీ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,కక్కిరెని నాగయ్య గౌడ్, కౌన్సిలర్ తాహెర్ పాషా, బత్తుల జాని యాదవ్, సుంకరి రమేష్, ఆకుల లవకుశ, మొరిశెట్టి శ్రీనివాస్, మాజి ఎంపిపి నెమ్మది భిక్షం, బైరు నాగయ్య, ఎల్గూరి గోవిందు, దేశగాని శ్రీనివాస్, ఎల్గూరి రాంబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మాతరేణుక అవార్డును అందుకున్న అంజయ్య స్వామి దంపతులు



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

హైదరాబాదులోని రామానాయుడు స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో రాజా మార్కండేయ సినిమా జగన్మాత రేణుక క్రియేషన్‌పై నిర్మిస్తున్న రాజామార్కండేయ సినిమాలో పూజారి పాత్ర పోషించిన ,తెలంగాణ ఆధ్యాత్మిక ధార్మిక పరిషత్ చైర్మెన్ వంగపల్లి అంజయ్య గుర్తించి జగన్మాత రేణుక అవార్డును ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అవార్డు ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ సీనియర్ రంగంలో ఆధ్యాత్మికత పాత్రను పోషించడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని కోరారు. ఈ అవార్డు అందించినందుకు రాజ మార్కండేయ నిర్మాత బృందానికి, జగన్మాత రేణుక క్రియేషన్ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలు లేక ఎండిన పంట పొలాలు



**తిరుమలగిరి** :యాసంగి పంటకు సాగునీరు లేక ఎండిపోతున్న వరి పంట పొలాలు అయోమయంలో రైతాంగం. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో వ్యవసాయానికి సరిపోయేంత నీళ్లు లేక పంట పొలాలు నెర్రెలుబారి ఎండిపోతున్నాయి.తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పచ్చగా కళ కళలాడుతున్న పంట పొలాలు కాస్తా.. ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో రైతాంగానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందించి ఉంటే కాస్తయినా పంటలను కాపాడుకునేవారమని రైతులు వాపోతున్నారు.చివరికి బిక్కేరు వాగుల పొంటి వున్న పొలాలు సైతం భూగర్భ జలాలు అంతరించిపోయి ఏటి బోర్లు సైతం వట్టిపోతున్నాయి.ప్రభుత్వ యంత్రాంగం రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన వ్యవసాయానికి సాగునీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రాణిరుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-చౌటుప్పల్**

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని విద్యానగం లోని చందన షే స్కూల్ పక్కన రాణిరుద్రమదేవి వినాయక ఉత్సవ నూతనకమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా పోలోజు శ్రీలత, కమిటీ సభ్యురాళ్లుగా చొల్లేటి పద్మజ, గుత్తికొండ ఉషారాణి, ఎర్రగొల్ల అరుణ, వినుగొండ సరిత, బైరు ఝాన్సీ, సంగెం ప్రశాంతి, బొజ్జ రజిని, దంతూరి రాజశ్రీ, వెల్మర్తి నవ్యశ్రీ, పుట్ట రమణ, బొమ్మ రమ్య, దాసోజు సంధ్య, కె.ఈశ్వరి ఎన్నికయ్యారు.కాలనీ ప్రజలు, భక్తుల సహకారంతో వినాయక నవరాత్రోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు తీర్మానించారు.

## పెద్దకొండూరులో బోనాలు



**నవతెలంగాణ-చౌటుప్పల్**

చౌటుప్పల్ మండలపరిధిలోని పెద్దకొండూరు గ్రామంలో శనివారంరాత్రి శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాలు, ఆదివారం శ్రీ ముత్యాలమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహిళలు బోనాలు ఎత్తుకొని ఆటపాటలు, డప్పుచప్పుళ్ల, శివసత్తుల విన్యాసాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.అనంతరం శ్రీ కంఠమహేశ్వరస్వామి, గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయితి రమేశ్‌గౌడ్, గౌడ కులస్తులు ముప్పిడి సత్తయ్యగౌడ్, పెద్ద యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, పరమేశ్‌గౌడ్, కాయితి యాదయ్యగౌడ్, నరహరి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



**ఆలేరుటౌన్** : ఆలేరు పట్టణంలో ఆదివారం అంగరంగవైభవంగా బోనాల పండుగను పట్టణ ప్రజలు, మహిళా భక్తులు నిర్వహించారు. పట్టణంలోని పోచమ్మ దేవాలయంలో బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టారు. దేవాలయాలకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఆలయాల చుట్టూ మామిడి తోరణాలతో వేప మండలతో అలంకరించారు. పట్టణంలోని గణేష్‌నగర్ కొలనుపాక రోడ్డులో నల్ల పోచమ్మ దేవాలయం దేవాలయ కమిటీ అధ్యక్షులు కొప్పు ఉమేష్ ఆధ్వర్యంలో డప్పు చప్పులతో బోనాలను ప్రదర్శనగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఆలయానికి తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు.దేవాలయం చుట్టూ శివపార్వతుల చిత్రాలు అందంగా, సుందరంగా ఆర్టిస్టుతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకల ఉప్పలయ్య, బొడ్డు రమేష్, దొనకొండ స్వామి, దొనకొండ కృష్ణ, మద్దెల రామచందర్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగుల సర్టిఫికెట్ల అప్‌డేట్‌ను జిల్లాలో నిర్వహించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న



**నవతెలంగాణ-సూర్యాపేట**

జిల్లాలో వికలాంగుల సర్టిఫికెట్ల అప్డేట్‌ను హైదరాబాదులో కాకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న కోరారు. ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు ఇచ్చే అప్డేట్ సర్టిఫికెట్ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి వికలాంగులకు ఇండ్లు లేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉన్నదని పర్సంటేజ్ ప్రకారం వికలాంగుల కు ఇల్లు నిర్మాణం చేయవలసిన అవసరం కూడా ఉన్నదని పేర్కొన్నారు.అదేవిధంగా బస్సులో కూడా వికలాంగులకు రిజర్వేషన్ సీటు కేటాయించారని కానీ వికలాంగులకు ఇవ్వకుండా వేరే వాళ్ళు మొత్తం దాంట్లో కూర్చుంటున్నారని ఆ సీట్లను వికలాంగుల కేటాయించాలన్నారు. రైలు పాసుల విషయంలో గుంటూరులో కాకుండా నల్లగొండలో ఇచ్చే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ నరసయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామారావు, వనిత, సంతోష్, వెంకట్, నర్సిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంలో బీఆర్ఎస్ విఫలం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిలమల్లు



**నవతెలంగాణ-మద్దిరాల**

ఎనమిది సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసిన స్వంత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించక నిర్లక్ష్యం వహించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిల మల్లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి వరకు అద్దె భవనాలలోనే కార్యాలయ పనులు కొనసాగుతున్న నేటికీ కనీస మౌలిక వసతులు లేక ప్రభుత్వ సిబ్బంది,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ దృష్టికి అధికారులు,నాయకులు తీసుక రాగ స్పందించిన శాసన సభ్యులు సామేల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించి కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తు మండల అభివృద్ధికి పాటుపడుతున్న ఆయనకు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల వెంకన్న,వల్లపు రమేష్ ,కొమ్ము అంజయ్య,చలం,పాలబిందేలా శ్రీను,పొన్నంవెంకన్న,చెన్ను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వం చేనేత , జౌళి శాఖ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రగణం హైదరాబాద్‌లో చేనేత, టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లోమా కోర్సులో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం జిల్లా నుండి ఆసక్తి గల 10వ తరగతి విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎండి కామిల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . 10వ తరగతి పాసై 01-07-2024 నాటికి బీసీ ,జనరల్ కేటగిరికి గరిష్ఠ వయోపరిమితి 23 సంవత్సరాలు, ఎస్సీ ,ఎస్టీ వారికి గరిష్ఠ వయోపరిమితి 25 ఏండ్లు ఉన్న వారు అర్హులన్నారు. 2024- 25 విద్యా సంవత్సరమునకు గాను ఆగస్టు 7వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈ క్రింద తెలియపరిచిన అడ్రస్ నందు వ్యక్తిగతంగా కానీ రిజిస్టర్ పోస్టు ద్వారా గాని తేదీ 31.08.2024 లోగా సమర్పించగలరని కోరారు.కమిషనర్ (చేనేత, జౌళి శాఖ) కార్యాలయం చేనేత భవనం, 3 అంతస్తు, నాంపల్లి హైదరాబాద్ 500001 లేదా సంబంధిత జిల్లా సహాయ సంచాలకులు చేనేత , జౌళి శాఖ వారి కార్యాలయం నందు సమర్పించాలని,ఇతర వివరాలకు tsht.teleangana.gov.in వెబ్‌సైట్, 9030079242 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.ఆసక్తి గలవారు యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత, జౌళి శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## విద్యుద్ఘాతంతో మూగజీవి మృతి



**నవతెలంగాణ-బొమ్మలరామారం**

మండలంలోని దేవునితండా నుండి తిరుమలనాథస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా పాడిగేదెమృతి చెందింది. మొన్నటికి మొన్న జలాల్‌పురం గ్రామంలో నల్ల బాలమణి పాడిగేదె విద్యుద్ఘాతంతో మృతి చెందింది.మృతిచెందిన గేదెకుప్రభుత్వం ఆర్థికసహాయం అందజేయకముందే మరొక్క గేదె మృతి చెందిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు తొలగించి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగి మూగ జీవి మృతి చెందుతున్నాయని చుట్టుపక్కల గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించండి





- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరి అర్బన్**

వక్ఫ్‌బోర్డు అధికారాలను నిర్వీర్యం చేసే బీజేపీ ప్రభుత్వ సవరణ బిల్లును తీసుకొస్తుందని అన్ని తరగతుల ప్రజలు వ్యతిరేకించాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ పిలుపు నిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్టుభవనంలో ఆవాజ్ ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ సవరణ-2024 బిల్లు అనే అంశంపై మీర్ యూసుఫ్ అలీ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దేశంలో 9లక్షల ఎకరాలకు పైగా ఆస్తులు కలిగిన వక్ఫు బోర్డును పరిష్కరించకుండా చట్టాన్ని సవరణ చేస్తూ గందరగోళాన్ని సృష్టిస్తుందన్నారు.లౌకిక భారతదేశంలో ఒక సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని బీజేపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తుందన్నారు.వక్ఫ్ బోర్డు ఇతరులను ప్రవేశం కల్పించడం వక్ఫ్‌బోర్డు భూములను, ప్రభుత్వ భూములుగా మార్చే కుట్రలో భాగంగానే కలెక్టర్లకు విశేష అధికారాలిస్తూ బిల్లు తేవడం, ట్రిబ్యునల్‌ను సవాల్ చేయడం లాంటివి 44 సవరణలు తీసుకొచ్చారని, దీన్ని బట్టి వక్ఫ్‌భూములను అధికారికంగానే స్వాహా చేయడం, ముస్లింల సంక్షేమాన్ని నష్టపరచడం జరుగుతుందన్నారు.దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూముల,చారిటి భూముల జోలికి వస్తే ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే లతీఫ్, ఎండి పాషా, జిల్లా వక్ఫ్‌ప్రొటెక్షన్ నాయకులు ఎస్‌కె.హమీద్, ఎండి గౌస్, ఎండి ముక్తార్‌హుస్సేన్ ,ఎండి.జహీరుద్దీన్, ఎండి సుజావుద్దీన్,ఎండి సలీం, పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

మత్తు పదార్థాలైన గంజాయి డ్రగ్స్ మారకద్రవ్యాలకు ప్రజలు, యువత దూరంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. ఆదివారం మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పశువుల సంత రహదారిపై ర్యాలీ నిర్వహించారు. రైతులకు, యువకులకు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గంజాయికి దూరంగా ఉండాలన్నారు.యువత గంజాయికు అలవాటుపడి పెడదోవ పడుతుందన్నారు.గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, రైతులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## చక్ర టీవీ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు పంపిణీ

- ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ**:నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో వీర్లపాలెం గ్రామంలో ఆదివారం చక్ర టీవీ ఎం.డి. కొండ లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రైవేట్ హాస్పటల్స్ సహకారంతో వీర్లపాలెం ఆరోగ్య భరోసా కొరకు ఉచిత ఓపీ హెల్త్ కార్డును పంపిణీ మాక్స్ కేర్ హాస్పిటల్ సహకారంతో మిర్యాలగూడ ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాలతో గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత మెగావైద్య ఆరోగ్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చక్ర టీవీ లక్ష్మణ్‌గౌడ్ ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ చేయించడంతో పాటు శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ సీనియర్ నాయకులు నాగునాయక్ , నరసింహ రెడ్డి,పీ.బాలు, ఎస్.నాగ,పి.శ్రీను, నాగునాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్భాటాలు తప్ప ఆచరణలో లేని కాంగ్రెస్ ప్రభుత్వం

- మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
- రాష్టంలో జడలేని విద్యాశాఖ మంత్రి



**నవతెలంగాణ-మోత్కూర్**

ఆర్భాటాలే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చింతల శివ,లావుడియా రాజు విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సైకిల్ యాత్ర 3 వ రోజులో భాగంగా ఆదివారం మోత్కూర్ మున్సిపల్‌కేంద్రానికి చేరుకున్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమావేసి నివాళులర్పించారు.అనంతరం మోత్కూర్ బాలుర గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని, తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమూ ఆర్భాటాలు తప్ప విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు.గత ప్రభుత్వం మోత్కూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రచారంలో వాడుకొని కనీసం కళాశాల విషయం మర్చిపోయారని విమర్శించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా డిగ్రీ కళాశాల ప్రచారాలకు వాడుకుంటున్నారని .మోత్కూర్‌లో ఉన్న బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా కనీసం స్పదించలేని పరిస్థితుల్లో ఆర్సీఓ ఉన్నారన్నారు.కనీసం ఫోన్ చేసిన కూడా స్పందించలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారన్నారు.ప్రిన్సిపాల్ శారద విద్యార్థుల కోసం సైకిల్ యాత్ర చేస్తుంటే పర్మిషన్ లేదనడం మంచిది కాదన్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడం అనేక సమస్యల వలయంలో గురుకుల విద్యార్థులు ఉన్నారన్నారు.తక్షణమే సమస్యలు పరిష్కారం చేయక పోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,నరేందర్, సాయి,వినయ్,రాకేష్,ఆకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రేసులో ఎమ్మెల్యే మందుల.. సీఎం నుండి పిలుపు !



**నవతెలంగాణ-తిరుమలగిరి**

త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో తుంగతుర్తి నియోజక వర్గం నుండి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 52 వేల పైచిలుక ఓట్లతో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. శనివారం తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి, తుంగతుర్తి మద్దిరాల మోత్కూర్ తదితర మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామెల్ కు సీఎం ఆఫీస్ నుండి అత్యవసర మెసేజ్ రావడంతో తన కార్యక్రమాలను హుటా హుటిన పూర్తిచేసుకుని హైదరాబాద్ కు తరలి వెళ్లారు. గత కొంతకాలంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యేలు మందుల తో పాటు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తదితరులు ముఖ్యమంత్రిని కలిసి తమ అభిప్రాయాలు తెలపడం పాటు వినతి పత్రాన్ని కూడా అందించారు. కాగా ఆనాటి నుండి నేటి వరకు తమ నాయకుడు నియోజకవర్గం మందుల సామెల్ కు త్వరలో విస్తరించబోయే మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో తప్పకుండా అవకాశం కల్పించాలని గతంలో పలుమార్లు ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా రాహుల్ గాంధీ తో కూడా విన్నవించినట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల కాలంలో అసెంబ్లీ సమావేశాలతో పాటు విదేశాల పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామేలు ప్రశంసించడం తో ముఖ్యమంత్రి అభిమానాన్ని చురగొన్న వ్యక్తిగా సామేలుకు మంత్రి పదవి దక్కి అవకాశాలు మెండుగా ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎమ్మెల్యే ఇటీవల కాలంలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల అభిమానాన్ని పొందారు, అందరితో కలుపుగోలుగా ఉండే ఎమ్మెల్యే కు మంత్రి పదవిని ఇవ్వాలని ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తుంగతుర్తి నుండి మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మూడు పర్యాయాలు మంత్రి పదవిని చేపట్టారు. ఈసారి కూడా సామేలుకు మంత్రి పదవి ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని పలువురు కార్యకర్తలు తెలిపారు.

## మలిదశ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

- తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి



**నవతెలంగాణ-సూర్యాపేట**

చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి వారికి పెన్షన్‌తో పాటు ఉచిత కార్పొరేట్ వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా మలిదశ తెలంగాన ఉద్యమకారులకు 250 గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన 1400 ల మంది అమరవీరుల కుటుంబాలకు రూ 20 లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. అనంతరం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కొండేటి సుధాకర్, జిల్లా కార్యదర్శిగా అమృనాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్.కె.సయ్యద్, జిల్లా కోశాధికారిగా కట్టోజు గోపి, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కార్యదర్శిగా పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులుగా మేడబోయిన గంగయ్య, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా శిల్ప శ్రీనివాస్, కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా వాసా కరుణాకర్లను నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె.యూసుఫ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరి శైలేందర్ లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుసుమ సిద్దారెడ్డి, కోతి మాధవి, మధుసూదన్రెడ్డి, దయాకర్, మాతంగి విజయ్, భారీఖాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.